ప్రజాపాలనకు శ్రీకారం

● కార్యక్రమంపై అధికారులకు జెడ్సీ మమత దిశానిర్దేశం ● సిబ్బంది సమావేశాలకు గైర్హాజరైతే కఠిన చర్యలు



హాజరైన ప్రజా పాలన నోడల్ అధికారులు, సిబ్బంది



కుత్బుల్లాపూర్: స్థానిక సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని కూకట్‌పల్లి జోన్ కమిషనర్ మమత అన్నారు. మంగళవారం ఉపకమిషనర్లు మల్లయ్య, నాగమణిల అధ్యక్షతన జరిగిన సమావేశంలో కుత్బుల్లాపూర్, గాజుల రామారం జంట సర్కిళ్లకు సంబంధించి ఆయా డివిజన్ల వారీగా కేటాయించి నోడల్ అధికారుల, స్టాఫ్‌తో మంగళవారం మమత సమావేశమై వారికి దిశానిర్దేశనం చేశారు.

◆ ఆయా వార్డుల వారీగా ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమానికి సంబంధిత అధికారులు, సిబ్బంది తప్పక హాజరు కావాలన్నారు. అందులో భాగంగా ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులు, ఫిర్యాదులను పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఎవరైనా సిబ్బంది నిబంధనలను అతిక్రమించి సమావేశాలకు డుమ్మాలు కొడితే కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టం చేశారు.

డివిజన్ల వారీగా ప్రజాపాలన కార్యక్రమాల వివరాలు

రంగారెడ్డినగర్ డివిజన్ నోడల్ అధికారి (ఉదయ్‌కుమార్, ఫోన్ నం.91541 97708)

◆ **గాంధీనగర్ కమ్యూనిటీహాల్‌లో..**
28, 29న గాంధీనగర్, 30 నుంచి జనవరి 2వ తేదీన నందానగర్, జనవరి 3న వెంకట్రామిరెడ్డినగర్, 4, 5 తేదీల్లో మారుతినగర్, 6వ తేదీన విజయనగర్ కాలనీ

◆ **గురుమూర్తినగర్ కమిటీహాల్‌లో..**
డిసెంబరు 28,29న గురుమూర్తినగర్,30న గిరినగర్, జనవరి 3న బీజేఆర్‌నగర్, 4, 5న ఏపీహెచ్‌బీకాలనీ,6న పట్వారీ ఎన్‌క్లేవ్.

◆ **ఆదర్శనగర్ కమిటీ హాల్‌లో..**
డిసెంబరు 28, 29 తేదీల్లో ఇందిరాగాంధీనగర్, 30, జనవరి 2న ఆదర్శనగర్, 3న గుడెన్‌మెట్, 4న సుమిత్రనగర్, 5,6 తేదీల్లో సౌభాగ్యనగర్.

◆ **రంగారెడ్డినగర్ సెయింట్ ఇసాక్ స్కూల్‌లో..**
28, 29 తేదీల్లో రంగారెడ్డినగర్, 30 నుంచి జనవరి 2వ తేదీన పంచశీలకాలనీ, 3వ తేదీన చెన్నారెడ్డినగర్, 4వ తేదీన సంజయ్ గాంధీనగర్, 5,6 తేదీల్లో నెహ్రూనగర్.

సుభాష్‌నగర్ డివిజన్ నోడల్ అధికారి: (సీహెచ్ కృష్ణ, ఫోన్ నం.89789 01241)

◆ **సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో**
28న భాగ్యలక్ష్మికాలనీ, 29న సుభాష్‌నగర్ ఫేజ్-2, 30న హమీద్‌బస్తీ, జనవరి 2న నరసింహబస్తీ, 3న కుమ్మరిబస్తీ, 4న మైత్రినగర్, 5న సుభాష్‌నగర్ ఫేజ్-1, 6న జైసంతోషనగర్.

◆ **ఎస్‌ఆర్‌నాయక్‌నగర్ కమిటీహాల్‌లో**
28న మరాఠీ బస్తీ, 29న మజీద్ బస్తీ, 30న భగత్‌సింగ్‌నగర్, జనవరి 2న ఆనందనగర్, 3న రాజ్యలక్ష్మినగర్, 4న జీవన్‌జ్యోతి నగర్, 5న పుష్పగిరిబస్తీ, , 6న భవానీనగర్

◆ **అపూరూపాకాలనీ కమిటీ హాల్‌లో**
28న అపురూపకాలనీ, 29న రామిరెడ్డినగర్, 30న ఎస్‌ఆర్ నాయక్‌నగర్, జనవరి 2న వెంకటాద్రినగర్, 3న జైభీమ్‌నగర్, 4న శ్రీసాయికాలనీ, 5న ఏకలవ్యనగర్, 6న స్వాగత్‌నగర్.

◆ **లూయిా బ్రెయిలీ భవనం సూరారంలో..**
28న సూరారం కాలనీ, 29న రాజీవ్‌గృహకల్ప, తెలుగుతల్లినగర్, 30న సుందర్‌నగర్, జనవరి 2న సాయిబాబానగర్, 3న కృష్ణి కాలనీ, 4న ప్రియాంకనగర్, దయానంద్‌నగర్, 5న న్యూ శివాలయనగర్, రాజిరెడ్డినగర్, 6న పాండు బస్తీ.

కుత్బుల్లాపూర్ డివిజన్ నోడల్ అధికారి (గిరిబాబు, ఫోన్ నం.99899 30220)

◆ **పద్మానగర్ ఫేజ్-2 వార్డు కార్యాలయంలో..**
28న పద్మానగర్ ఫేజ్-2, 29న పద్మానగర్ ఫేజ్-1, 30న శ్రీనివాస్‌నగర్, ఎన్టీఆర్ నగర్, జనవరి 2న బాల్‌రెడ్డినగర్, 3న బాపూనగర్, 4న బాపునగర్ వీకర్ సెక్షన్ కాలనీ, 5న సాయిబాబానగర్, 6న న్యూవివేకానందనగర్.

◆ **మాణిక్యనగర్ కమిటీ హాల్‌లో..**
28న మహేంద్రనగర్, 29న మాణిక్యనగర్, 30న ఇంద్రసింగ్‌నగర్, వెంకటేశ్వరనగర్, 2న అంబేడ్కర్‌నగర్, 3న మధుసూదన్‌రెడ్డినగర్, 4న ద్వారకానగర్, 5న మల్లికార్జుననగర్, 6న సుదర్శన్‌రెడ్డినగర్.

◆ **వాణినగర్ వినాయక మండపంలో**
28న చెరుకుపల్లి ప్రతాప్‌రెడ్డికాలనీ, 29న దత్రాత్రేయనగర్, 30న వాజ్‌పేయినగర్, జనవరి 2న ద్వారకపురి కాలనీ, 3న దీనగర్, సాయినగర్, 4న వాణినగర్, 5న వెంకన్న హిల్స్, 6న శ్రీరామ్‌నగర్.

◆ **కల్పన సొసైటీ హాల్‌లో..**
28న చెరుకుపల్లి కాలనీ, 29న కల్పన సొసైటీ, 30న రామిరెడ్డినగర్, జనవరి 2న పాపయ్యయాదవ్‌నగర్, 3న సూర్యానగర్, 4న గణేష్‌నగర్, 5న కాకతీయనగర్, 6న భూమిరెడినగర్.

జీడిమెట్ల డివిజన్ నోడల్ అధికారి (మంజులత ఫోన్ నం.89789 01241)

◆ **ప్రసూనగర్ కమిటీ హాల్‌లో..**
28న ప్రసూననగర్, 29న రాఘవేంద్రకాలనీ, 30న వెంకటేశ్వరనగర్, జనవరి 2న రామరాజునగర్, 3న హెచ్ఏఎల్ రాఘవేంద్ర కాలనీ, 4న బౌద్ధనగర్, 5న ఎంఎన్ రెడ్డినగర్‌ఫేజ్-1,6న ఎంఎన్‌రెడ్డినగర్ ఫేజ్-2.

◆ **కుత్బుల్లాపూర్ గ్రామం సీనియర్ సిటిజెన్స్ భవనంలో..**
ఈ నెల 28న కుత్బుల్లాపూర్ గ్రామం, 29న జయరామ్‌నగర్, 30న వినాయకనగర్, జనవరి 2న అయోధ్యనగర్, 3న ప్రశాంత్‌నగర్, 4న బీరప్పనగర్, పాటిగడ్డ, 5న రుక్మిణి ఎస్టేట్స్, 6న శ్రీకృష్ణనగర్.

◆ **దుర్గా ఎస్టేట్ కమిటీ హాల్‌లో..**
28న జీడిమెట్ల గ్రామం, 29న వెన్నెలగడ్డ, 30న ఎంఎన్‌రెడ్డినగర్, జనవరి 2న స్ప్రింగ్‌ఫీల్డ్ కాలనీ,3న దుర్గా ఎస్టేట్స్, 4న మీనాక్షి ఎస్టేట్స్, 5న వీరస్వామినగర్, భద్రసాయినగర్, 6న వసంత్ విహార్ కాలనీ.

◆ **గాయత్రినగర్ వార్డు కార్యాలయంలో**
ఈ నెల 28న యాదిరెడ్డి బండ, 29న అంగిపేట్, 30న ప్రాగా టూల్స్ కాలనీ, 2న గాయత్రినగర్, గోదావరిహోమ్స్, 3న విమానపురి కాలనీ, 4న ఎన్‌సిఎల్ ఎన్‌క్లేవ్, వెంకటేశ్వర ఎన్‌క్లేవ్, 5న గ్రీన్ పార్క్ ఎన్‌క్లేవ్, 6న దండమూడి ఎన్‌క్లేవ్.

గాజులరామారం డివిజన్ నోడల్ అధికారి (ఎంపీసీ శ్రీనివాస్‌రావు, ఫోన్ నం.90007 01350)

◆ **గాజులరామారం వార్డు కార్యాలయంలో..**
ఈ నెల 28, 29 తేదీల్లో కైలాష్ హిల్స్, 30న ద్వారకానగర్, జనవరి 2న బాలయ్యనగర్, 3,4 తేదీల్లో షిర్డీ హిల్స్, 5, 6 తేదీల్లో మహదేవపురం.

◆ **ఉషోదయ కాలనీ కమిటీ హాల్‌లో..**
28న ఉషోదయ కాలనీ, ఇంద్రనగర్, 29న గాజులరామారం చౌరస్తా, 30న వీనస్ ఎన్‌క్లేవ్, జనవరి 2న బాలాజీ లేఅవుట్,3న మెట్‌కానిగూడ, 4న చిత్తారమ్మదేవినగర్, 5న అంబేడ్కర్‌నగర్, 6న చంద్రగిరినగర్.

◆ **దేవేందర్‌నగర్ కమిటీ హాల్‌లో..**
ఈనెల 28న కైసర్‌నగర్, 29న దేవేందర్‌నగర్, 30న ఆర్‌వీఎస్‌ఆర్ నగర్, జనవరి 2న మిథిలానగర్, 3న నర్సింహబస్తీ, 4న లాల్‌సాహెబ్‌గూడ, 5న బతుకమ్మబండ, 6న సెవన్‌హిల్స్.

◆ **సుభాష్‌చంద్రబోస్‌నగర్ కమిటీహాల్‌లో..**
28న లెనిన్‌నగర్, 29,30 తేదీల్లో సుభాష్‌చంద్రబోస్‌నగర్, జనవరి 2,3న ఎన్టీఆర్‌నగర్, 4న భవానీనగర్, 5న ఉమాదేవినగర్, 6న శ్రీరామ్‌నగర్.

జగద్గిరిగుట్ట డివిజన్ నోడల్ అధికారి (సునందిని, ఫోన్ నం.80084 33878)

◆ **జగద్గిరిగుట్ట వార్డు కార్యాలయంలో..**
28, 29 తేదీల్లో షిర్డీ హిల్స్, 30, జనవరి 2, 3వ తేదీల్లో రాజీవ్‌గృహకల్ప, 4న కూన మహాలక్ష్మినగర్, 5న శివనగర్, 6న న్యూ రాజీవ్‌గాంధీనగర్.

◆ **దేవమ్మబస్తీ గణేష్ మండపంలో..**
ఈనెల 28, 29వ తేదీల్లో దేవమ్మబస్తీ, 30, జనవరి 2, 3 తేదీల్లో పాపిరెడ్డినగర్, 4, 5 తేదీల్లో సంజయ్‌పురి కాలనీ, 6న బీరప్పనగర్.

◆ **మగ్దూమ్‌నగర్, సాయిబాబా కల్యాణ మండపంలో..**
ఈనెల 28, 29 తేదీల్లో మైసమ్మనగర్-ఏ బ్లాక్, 30, జనవరి 2వ తేదీల్లో మైసమ్మనగర్-బి బ్లాక్, 3, 4 తేదీల్లో అంజయ్యనగర్, 5, 6 తేదీల్లో షిర్డి హిల్స్.

◆ **జగద్గిరినగర్ కమిటీ హాల్‌లో..**
ఈనెల 28న జగద్గిరినగర్, 29న సోమయ్యనగర్, 30, 2, 3, 4, 5, 6 తేదీల్లో మగ్దూమ్‌నగర్.

చింతల్ డివిజన్ నోడల్ అధికారి (జవహర్‌లాల్ నాయక్, ఫోన్ నం.90009 94018)

◆ **చింతల్ వార్డు కార్యాలయంలో..**
ఈనెల 28న చింతల్, 29,30, జనవరి 2,3, 4 తేదీల్లో భగత్‌సింగ్‌నగర్..

◆ **ఎస్ఎల్‌బీ నగర్ కమిటీ హాల్‌లో..**
ఈనెల 28, 29, 30, జనవరి 2 తేదీల్లో ఎస్ఎల్‌బీనగర్, జనవరి 3, 4, 5, 6 తేదీల్లో షాపూర్‌నగర్.

◆ **శ్రీనివాసనగర్ కమిటీహాల్‌లో..**
ఈనెల 28, 29న శ్రీనివాస్‌నగర్, 30, జనవరి 2 తేదీల్లో వల్లభాయ్‌పటేల్‌నగర్, 3, 4 తేదీల్లో రోడామేస్త్రీనగర్, 5, 6 తేదీల్లో వివేకానందనగర్.

◆ **చింతల్ కాశీనాథ్ కల్యాణ మండపంలో..**
ఈనెల 28, 29 తేదీల్లో చంద్రానగర్, 30, జనవరి 2వ తేదీల్లో దుర్గయ్యనగర్, 4, 5 తేదీల్లో శివనగర్, 6న రంగానగర్.

సూరారం డివిజన్ నోడల్ అధికారి (హరిబాబు)

◆ **నెహ్రూనగర్‌లోని సూరారం వార్డు కార్యాలయంలో..**
ఈనెల 28, 29 తేదీల్లో నెహ్రూనగర్, 30, జనవరి 2వ తేదీల్లో హెచ్ఏఎల్ కాలనీ, 3, 4 తేదీల్లో మార్కండేయనగర్, 5, 6 తేదీల్లో ఆదర్శనగర్.

◆ **రాజీవ్ గాంధీనగర్ కమిటీ హాల్‌లో..**
ఈనెల 28, 29, 30, జనవరి 2, 3, 4 తేదీల్లో రాజీవ్‌గాంధీనగర్, 5, 6 తేదీల్లో స్కంధానగర్.

◆ **సూరారం అంబేద్కర్ భవన్‌లో..**
ఈనెల 28న శివాలయనగర్, 29న వెంట్రామ్‌నగర్, 30న హనుమాన్ నగర్, జనవరి 2న లక్ష్మినగర్, 3న సూరారం గ్రామం, 4న విశ్వకర్మకాలనీ, 5న శ్రీరామ్‌నగర్, 6న శ్రీకృష్ణనగర్.

◆ **సంజయ్‌గాంధీనగర్ కమిటీ హాల్‌లో..**
ఈనెల 28, 29 తేదీల్లో సంజయ్‌గాంధీనగర్, 30, జనవరి 2వ తేదీల్లో న్యూషాపూర్‌నగర్, 3,4 తేదీల్లో ఏపీఐఐసీకాలనీ, 5, 6 తేదీల్లో కలావతినగర్.

ఘనంగా ఇన్‌కాయిస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు



ఇన్‌కాయిస్‌లో సముద్ర అలలు, సునామీ తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

నిజాంపేట్: హిందూ మహాసముద్ర సునామీ 19వ వార్షికోత్సవం, 9వ భారత అంతర్జాతీయ సైన్స్ ఫెస్టివల్ (113ఎఫ్) ఔట్‌రీచ్ కార్యకలాపాలు, ఇన్‌కాయిస్ సిల్వర్ జూబ్లీ వేడుకలను పురస్కరించుకొని మంగళవారం ఓపెన్ హౌజ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల, కళాశాలల నుంచి సుమారు 500 మంది విద్యార్థులు, 150 మంది వరకు సాధారణ ప్రజలను ఇన్‌కాయిస్‌ను సందర్శించారు. సునామీ, సముద్ర సలహాలు, సూచనలు తీరప్రాంత ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడతాయో ప్రత్యక్షంగా చూసి తెలుసుకున్నారు. సందర్శకులకు ఆడిటోరియంలో చలనచిత్రాలు, ఐఐఎస్ఎఫ్ కార్యకలాపాలు చూపించారు.

◆ అదే విధంగా సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రం, ఆపరేషన్ ఓషన్ సర్వీసెస్ ల్యాబ్‌ను సైతం విద్యార్థులు సందర్శించారు. దీంతో విద్యార్థులు రోజువారీ జీవితంలో మహాసముద్రాల కీలక పాత్రను అర్థం చేసుకున్నారు. ఈ ఓపెన్ డే సందర్భంగా విద్యార్థులు, సందర్శకులకు ఇన్‌కాయిస్‌లోని శాస్త్రవేత్తలు, పరిశోధకులతో నిమగ్నమయ్యే అవకాశం లభించింది.

◆ అనంతరం నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ చీఫ్, సైంటిస్ట్ నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ మాజీ డైరెక్టర్ డాక్టర్ వినీత్‌కుమార్ గెహ్లాట్, విజ్ఞాన భారతి (విభా) వైస్ ప్రెసిడెంట్ డా. ఎస్ఎస్‌సి షెనాయ్, ఇన్‌కాయిస్ మాజీ డైరెక్టర్ ఐఐఎస్ఎఫ్ 2023పై అవగాహన మాట్లాడుతూ.. విద్యార్థులకు, సందర్శకులకు అవగాహన కల్పించారు.

వివాహితను వేధిస్తున్న వ్యక్తి అరెస్టు

నిందితుడిపై దాడి చేసిన వ్యక్తులపై సైతం కేసు

సుభాష్‌నగర్: వాట్సాప్‌లో వివాహితను వేధిస్తున్న ఓ వ్యక్తిని స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. సూరారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ జిల్లా తూంకుంట గ్రామానికి చెందిన సికిందర్ అలియాస్ నాని(26) స్థానికంగా ఉన్న డయాగ్నస్టిక్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నీషియన్‌గా చేస్తున్నాడు.

◆ గంజాయికి బానిసైన సికిందర్ తన సెంటర్‌కు వచ్చే వారి మహిళల వివరాలను సేకరించి వారిని ఇబ్బందులకు గురి చేస్తుంటాడు. కాగా సూరారం ప్రాంతానికి చెందిన ఓ వివాహిత ఫోన్ నంబర్ సేకరించిన సికిందర్ తరుచూ తన వాట్సాప్, ఇన్‌స్టాగామ్‌లకు అశ్లీల సందేశాలు పంపిస్తున్నాడు. దీంతో విసిగి వేసారిన సదరు మహిళ సూరారంలోని ఓ జెండా వద్దకు వస్తే మాట్లాడుకుందామని సికిందర్‌ను పిలిచింది.

◆ మంగళవారం అక్కడికి వచ్చిన సికిందర్‌పై సదరు మహిళ తన భర్త కిరణ్, అతని స్నేహితులు హర్షవర్ధన్, జహంగీర్‌లు దాడికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న పోలీసులు తప్పుడు సందేశాలు పంపిస్తున్న సికిందర్‌తో పాటు అతడిపై దాడికి పాల్పడిన ఇరువురిపై సూరారం పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలు.. సతమతం

ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్యే..



మర్రి నారాయణరెడ్డినగర్‌లో



వైష్ణవి ఎన్‌క్లేవ్ రోడ్డులో

కుత్బుల్లాపూర్: డ్రైనేజీ సమస్యల పరిష్కరించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రధాన రహదారులపై మురుగు పారుతోంది. ఇప్పటికే భాగ్యలక్ష్మి కాలనీ ప్రధాన రోడ్డుతో పాటు కుత్బుల్లాపూర్ గ్రామంలో డ్రైనేజీ పొంగిపొర్లుతున్న విషయంపై ఇటీవల 'సాక్షి'లో కథనం రాగా అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు.

◆ తాజాగా మర్రి నారాయణరెడ్డినగర్ ప్రాంతంలో వందలాది వాహనాలు వెళ్లే ఈ మార్గంలో మూడు రోజులుగా డ్రైనేజీ పొంగిపొర్లడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇదే విషయంపై సంక్షేమ సంఘం ప్రతినిధులు అధికారులకు ఫిర్యాదు చేస్తే కేవలం మొక్కుబడిగా పనులు చేసి వెళ్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడం లేదని వాపోతున్నారు.

◆ ఇదే క్రమంలో వైష్ణవి ఎంక్లేవ్‌కు వెళ్లే ప్రధాన రహదారి సిమెంట్ రోడ్డు డ్రైనేజీ నిర్మాణం ఇటీవల ఏర్పాటు చేయగా, పక్కనే మరో డ్రైనేజీ పొంగిపొర్లుతుండటం అధికారుల నిర్లక్ష్యాన్ని తేటతెల్లం చేస్తోంది. పనులు జరిగే సమయంలోనే సదరు డ్రైనేజీ పైపులైను ప్రధాన లైన్‌కు అనుసంధానం చేస్తే ఈ సమస్య ఎదురుకాకుండా పోయేదని స్థానికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని కోరుతున్నారు.

పైప్‌లైన్ లీకేజీలు.. పట్టించుకోని అధికారులు



షాపూర్‌నగర్-జగద్గిరిగుట్ట వెళ్లే రోడ్డులో పైపులైన్ లీకేజీ దృశ్యాలు

చింతల్: వందలాది కిలోమీటర్ల నుంచి నగరానికి తీసుకొస్తున్న తాగునీరు లీకేజీలతో రోడ్డుపాలవుతోంది. రెండు నెలలు క్రితం భారీ పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి నీరు రోడ్లపై పారుతున్నా జలమండలి అధికారులు మొద్దు నిద్ర వీడటం లేదు. కుత్బుల్లాపూర్ నుంచి కూకట్‌పల్లి ప్రధాన పైపులైన్ 1000ఎంఎం డయా గల భారీ పైపసులైన్‌కు రెండు నెలల క్రితం షాపూర్‌నగర్-జగద్గిరిగుట్టకు వెళ్లే దారిలో లీకేజీ ఏర్పడి రోజుల తరబడి నీరు వృథాగా పోతోంది. ఆపరేషన్స్, ట్రాన్స్‌మిషన్ విభాగాల నిర్లక్ష్యంతో నీరు వృథాగా పోతోందని స్థానికులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఈ పైపులైన్ కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోకి వస్తుందని పలువురు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా తాగునీటిని వృథా కాకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.





ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్: ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఆదర్శ నియోజకవర్గంగా కుత్బుల్లాపూర్‌ను తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ లెనిన్‌నగర్ నూతన సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానికంగా మౌలిక సదుపాయాలను కల్పించి బస్తీ అభివృద్ధికి సహకరించాలని కోరుగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.

◆ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మూడోసారి అవకాశమిచ్చిన ప్రజాభీష్టం మేరకు పనులు చేపడతానన్నారు. ఏ సమస్య వచ్చినా తాను పరిష్కరించేందుకు అందుబాటులో ఉంటానన్నారు. లెనిన్‌నగర్ అధ్యక్షుడు తారాసింగ్ నాయక్, జనరల్ సెక్రెటరీ రాజారెడ్డి, కమిటీ సభ్యులు రాంరెడ్డి, వనం సాంబరాజు, బసవరాజ్ పటేల్, రామ్, నరసయ్య, రవీందర్‌రెడ్డి, శివానాయక్, భాస్కర్ ముదిరాజ్, తౌర్య నాయక్, నాగరాజు, శ్రీను, అంజిరెడ్డి, దామోదర్, సతీష్, ఎల్లేష్, వినయ్, కిషన్, లడ్డు తదితరులు ఉన్నారు.

◆ **బేబీస్ వరల్డ్ కేలండర్ ఆవిష్కరణ**
గాజులరామారం డివిజన్ బేకరిగడ్డకు చెందిన బేబీస్ వరల్డ్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 సంవత్సర కేలండర్‌ను ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆవిష్కరించారు. నూతన సంవత్సరంలో అందరికి శుభాలు జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, నాయకులు అంజన్‌గౌడ్, సతీష్, స్వామినాయక్ తదితరులు ఉన్నారు.

యూజీడీ పనుల ప్రారంభంపై హర్షం



వివేకానంద్‌నగర్‌లో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ పనులు

కుత్బుల్లాపూర్: జీడిమెట్ల డివిజన్ వివేకానందనగర్‌లో మంగళవారం భూగర్భ డ్రైనేజీ (యూజీడీ) పనులు ప్రారంభమయ్యాయి. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే వివేకానంద్ కృషితో నూతనంగా పైపులైన్ పనులు చేపట్టడంపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా సందల్



గ్యార్వీ ఉత్సవాల్లో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పున్నారెడ్డి

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ అంబేడ్కర్‌నగర్‌లోని మున్నా, మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సందల్ కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సొంటిరెడ్డి పున్నారెడ్డి హాజరై ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కాంగ్రెస్ నాయకులు దండే రాజు, దండే సతీష్, అబేద్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాల కుంట.!

సుభాష్‌నగర్: గాజులరామారం డివిజన్ మెట్‌కానిగూడలోని కన్మాన్ కుంట ఒకప్పుడు స్వచ్ఛమైన నీటితో కళకళలాడేది. ప్రస్తుతం చెత్తాచెదారం పడేయడంతో కుంటలో వ్యర్థాలు పేరుకపోయి దుర్వాసనను వెదజల్లుతుంది. దీంతో దోమలు వృద్ధి చెంది చుట్టుపక్కల వాళ్లకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోని కుంటలోని వ్యర్థాలను తొలగించి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.



అధికారులు సమష్టిగా పని చేయాలి

నిజాంపేట్ మేయర్ కొలన్ నీలారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ నీలారెడ్డి

నిజాంపేట్: ప్రజలకు చేరువలో పాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టిందని నిజాంపేట్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలారెడ్డి అన్నారు. ఈనెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు జరిగే ప్రజాపాలన కార్యక్రమం నేపథ్యంలో మంగళవారం నిజాంపేట్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ అధ్యక్షతన అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీలారెడ్డి మాట్లాడుతూ.. వివిధ పథకాలకు అర్హులైన, నిజమైన లబ్ధిదారులకు దశలవారీగా ఎంపిక చేసి వారికి లబ్ధి చేకూర్చడం, నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలు అందించడమే లక్ష్యంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. అన్ని విభాగాల అధికారులు సమష్టిగా పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో.ఆప్షన్ సభ్యులు, ఆయా విభాగాల అధికారులు పాల్గొన్నారు.

వైభవంగా దత్తాత్రేయ జయంతి



ఆలయంలో అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కూన పద్మ

కుత్బుల్లాపూర్: కుత్బుల్లాపూర్ గ్రామంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో మంగళవారం శ్రీ దత్తాత్రేయ జయంతిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదానాన్ని మాజీ కార్పొరేటర్ కూన పద్మ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నక్క ప్రకాష్, రత్నం కిరణ్ కుమార్‌గౌడ్, కుంట వేణు, సుధాకర్, మాలగోని వెంకటేష్‌గౌడ్, పోతరాజు మహేందర్‌కుమార్, కుంట రాజు, కుంట వరలక్ష్మి, రాజ్‌ఠాకూర్, మధు, కమలాకర్‌గౌడ్, నార్ల కంటి శ్యామ్, మనోహర్‌స్వామి, శ్రీనివాస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా

● పట్టించుకోని సంబంధిత అధికారులు ● ప్రభుత్వ స్థలం కాపాడాలని బీజేపీ డిమాండ్



నిజాంపేట్ సర్వే నం. 191 లో బీజేపీ నాయకులు

నిజాంపేట్: నిజాంపేట్‌లోని సర్వే నం. 191లోని ప్రభుత్వ భూమిని కాపాడాలని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు ఆకుల సతీష్ అన్నారు. మంగళవారం సర్వే నం.191లోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జా చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. కొంత మంది బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల సహకారంతో ఇక్కడ కబ్జా జరుగుతోందన్నారు. తప్పుడు పత్రాలతో అనుమతులు పొందారని ఆరోపించారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహకారంతో కబ్జా జరుగుతోందన్నారు. వీటిపై ఉన్నతాధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

◆ తక్షణమే రెవెన్యూ అధికారులు స్పదించి వెంటనే రికార్డులు పరిశీలించి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు. అధికారులు ఇచ్చిన అనుమతులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ స్థలంలో కొంత మంది ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టి కబ్జాలకు పాల్పడుతున్నారన్నారు. ఎవరికి వారు ఈ స్థలం తమది అని చీరలు కట్టుకుని కొత్తరకం కబ్జాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాశి, సత్యనారయణ, శేషారావు, సుధాకర్‌రెడ్డి, అరుణ్,కౌశిక్ నాయుడు, సతీష్ కృష్ణ, ప్రసాద్ రాజు, మధవరావు, భూపాల్‌రెడ్డి, ముఖేష్, రవి, రాములు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీపీఐ ఆవిర్భావ దినోత్సవం



బాచుపల్లి రాజధాని స్కూల్ వద్ద సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న మండల కార్యదర్శి శ్రీనివాస్

నిజాంపేట్: భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరిన మొదటి పార్టీ సీపీఐ అని బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ అన్నారు. సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం బాచుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రాజధాని స్కూల్ వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించిన అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ... దాదాపు 98 ఏళ్లుగా సీపీఐ పార్టీ ప్రజల హక్కుల కోసం పోరాటాలు సాగించి వాటిని సాధించడంలో సఫలమైందన్నారు. ఎందరో నాయకులు పార్టీ కోసం తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. భవిష్యత్‌లో సైతం సీపీఐ పోరాటాలు సాగిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ ఏఐటీయూసీ అధ్యక్షుడు ఆశి యాదయ్య, మల్లయ్య, శేషయ్య, నారాయణరెడ్డి, వెంకన్న, రోజా రమణి, తిరుపతమ్మ, నాగరాజు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో అయ్యప్పస్వామికి పూజలు



పడిపూజలో పాల్గొన్న స్వాములు

చింతల్: ధర్మశాస్త్ర సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి చతుర్థి అష్టాదశ కలశ పడిపూజ మంగళవారం సాయంత్రం నిర్వహించారు. భగత్‌సింగ్‌నగర్‌లోని వీరాంజనేయస్వామి దేవాలయంలో జరిగిన పూజలో భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చారు. పూజానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి అప్పన్నగారి భూపాల్‌రావు, ధర్మశాస్త్ర సేవా సమితి భూనేటి రవీందర్‌రెడ్డి, శ్రీపతి సుధాకర్, చిట్యాల నరేష్, శివ, చిట్యాల సురేష్, గోపి, దేవేందర్, వెంకటేష్, అభిలాష్, జితేందర్ రెడ్డి, హరిబాబు, శివ, సూర్యచంద్ర, నాగరాజు, శివ పంతులు, దుర్గాప్రసాద్, సాయి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.